# లీగ్ చిన్నదైనా.. ఛాన్స్ పెద్దదే!



చిత్ర పరిశ్రమలో కాంబినేషన్లు అనేవి ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోల సరసన నటించే కథానాయికల ఎంపిక విషయంలో దర్శకులు సరికొత్త ప్రయోగాలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న -ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47- చిత్రంలో హీరోయిన్ల ఎంపిక అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ సినిమాలో సీనియర్ స్టార్ వెంకీకి జోడీగా -కేజీఎఫ్- ఫేమ్ శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయడం, తాజాగా తాజాగా గ్లామరస్ బ్యూటీ నివేదా పేతురాజ్‌ను మరో నాయికగా తీసుకుంటున్నారు? అనేది హాట్ టాపిక్‌గా మారింది. బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్లు కొట్టిన రికార్డు ఉన్నా? శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌లో ఇంకా స్టార్ లీగ్‌లోకి పూర్తి స్థాయిలో చేరలేదు. అలాగే నివేదా పేతురాజ్ కూడా వరుసగా మంచి సినిమాలు చేస్తున్నా? టాప్ లీగ్ స్టార్ హీరోయిన్‌గా స్థిరపడటానికి భారీ కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. ఇలాంటి తరుణంలో స్టార్ హీరోయిన్ల రేసులో ఉన్న ఇద్దరు భామలకు కాకుండా వీరిద్దరికీ సీనియర్ స్టార్ - క్రేజీ దర్శకుడి ప్రాజెక్ట్‌లో చోటు దక్కడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇద్దరు భామలు ఇప్పటివరకు స్టార్ లీగ్‌లో పూర్తి స్థాయిలో అడుగు పెట్టకపోయినా? విక్టరీ వెంకటేష్ లాంటి సీనియర్ స్టార్‌తో స్క్రీన్ స్పేస్ పంచుకునే అవకాశం రావడం పెద్ద విషయమనే చెప్పాలి. వెంకటేష్ సినిమా అంటే ఒక వర్గానికి మాత్రమే కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. అలాంటి పెద్ద కాన్వాస్ ఉన్న సినిమాలో ప్రధాన నాయికలుగా కనిపించే అవకాశం రావడం తో ఇద్దరి కెరీర్‌కు మైల్‌స్టోన్‌గా నిలిచిపోనుంది. ఆ రకంగా చూస్తే ఈ భామలిద్దరూ చాలా లక్కీ. సాధారణంగా సీనియర్ హీరోల సినిమాల్లో కథానాయికల పాత్రల ప్రాధాన్యత, వారి కెమిస్ట్రీపై ప్రేక్షకులు ప్రత్యేక నిఘా ఉంచుతారు. వెంకటేష్ సరసన వీళ్లిద్దరు ఎలా? సెట్ అవుతారు అనే సందేహాలు కొందరిలో ఉన్నా? దర్శకుడి విజన్ , మేకింగ్ శైలిపై పరిశ్రమకు పూర్తి నమ్మకం ఉంది. నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు, కథను మలుపు తిప్పే బలమైన క్యారెక్టరైజేషన్లు ఉండటంతో ప్రాజెక్ట్ లోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రేజీ ఛాన్స్ ఇద్దరికీ తమ నటనలోని సరికొత్త కోణాన్ని ఆవిష్కరించడానికి అద్భుతమైన వేదిక కానుంది. ఈ సినిమా గనుక ఆశించిన విజయాన్ని సాధిస్తే శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్‌ల మార్కెట్ వాల్యూ మరింత



# నటి మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం!

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సంచలనం సృష్టించిన 33 ఏళ్ల త్విషా శర్మ మరణం కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు శుక్రవారం ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ కేసులో వాస్తవాలను వెలికితీసేందుకు త్విషా శర్మ భౌతికకాయానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించడానికి హైకోర్టు అనుమతించింది. ఈసారి అత్యంత పారదర్శకంగా ఢిల్లీకి చెందిన ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏ.ఐ.ఐ.ఎం.ఎస్) నిపుణులైన వైద్యుల బృందంతో ఈ శవపరీక్ష నిర్వహించాలని ఆదేశించింది. అయితే ఈ పరీక్షను భోపాల్‌లోనే నిర్వహిస్తారని.. ఇందుకోసం ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులను ప్రత్యేక విమానంలో మధ్యప్రదేశ్ రాజధానికి రప్పించనున్నట్లు కోర్టు స్పష్టం చేస్తూ.. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే... ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన 33 ఏళ్ల త్విషా శర్మ 12 మే 2026న భోపాల్‌లోని తన అత్తవారి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మరణించింది. ఈ ఘటనపై త్విషా శర్మ కుటుంబ సభ్యులు అత్తవారింటి వేధింపులే కారణమని... ఆమెను చంపేశారని ఆరోపిస్తున్నారు. దీనికి భిన్నంగా అత్తవారింటి వారు మాత్రం త్విషా డ్రగ్స్ అలవాటు వల్ల మరణించిందని వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్విషా శర్మ భర్త సమర్థ్ సింగ్ ఘటన జరిగినప్పటి నుండి పరారీలో ఉండటంతో పోలీసులు అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టడమే కాకుండా.. అతని సమాచారం అందించిన వారికి బహుమతిని కూడా ప్రకటించారు. కాగా సమర్థ్ సింగ్ త్వరలోనే పోలీసుల ముందు లొంగిపోతాడని అతడి తరపు న్యాయవాది పేర్కొన్నారు. త్విషా శర్మ మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించాలంటూ ఆమె కుటుంబ సభ్యులు తొలుత దిగువ కోర్టును ఆశ్రయించారు. అయితే జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ అనుదిత గుప్తా ఈ అభ్యర్థనను తిరస్కరిస్తూ చిన్నచిన్న విధానపరమైన లోపాలను బేస్ చేసుకొని రెండోసారి పోస్ట్‌మార్టంకు ఆదేశించలేమని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం త్విషా శర్మ భౌతికకాయాన్ని భోపాల్ ఎయిమ్స్ మార్చురీలో -4 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచారని సుదీర్ఘకాలం భద్రపరచడానికి -80 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరమని అలాంటి వసతులు నగరంలో అందుబాటులో లేవని దిగువ కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో న్యాయం కోసం మృతురాలి కుటుంబం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ వారికి సానుకూల తీర్పు లభించింది. ఈ అనుమానాస్పద మృతి కేసు రోజురోజుకూ క్లిష్టంగా మారుతుండటంతో కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దీనిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దర్యాప్తుకు అప్పగించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అధికారిక నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. భోపాల్‌లోని కటారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 80(2), 85, 3(5) - కట్న నిషేధ చట్టం కింద మరణం కేసును సమగ్రంగా విచారించేందుకు సీబీఐకి బదిలీ చేయడమే సరైన మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుల బృందం నిర్వహించనున్న ఈ రెండో పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఈ కేసులో అత్యంత కీలకం కానుంది. ఒకవైపు ఉన్నత స్థాయి వైద్య బృందం శవపరీక్ష... మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సీబీఐ విచారణ ద్వారా త్విషా శర్మ మరణం వెనుక ఉన్న అసలు నిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# తారక్ జగమొండి ఎంత మొండోడు అంటే!


పాత్రల కోసం ప్రాణం పెట్టే నటులు చాలా మందే ఉంటారు. కానీ దర్శకుడు అనుకున్న విజన్‌ను స్క్రీన్‌పై తీసుకురావడం కోసం శరీరాన్ని సైతం మైనంలా కరిగించే నటులు కొందరే ఉంటారు. ఆ కోవకే చెందుతారు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -డ్రాగన్- సినిమా టీజర్‌లో తారక్ సరికొత్త మేకోవర్ చూసి అభిమానులు ఫిదా అయిపోయారు. ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోల క్యారెక్టరైజేషన్ పవర్‌ఫుల్‌గా, రఫ్‌గా ఉంటుంది. ఈ సినిమా కథా నేపథ్యం ప్రకారం తారక్ లుక్ మరింత షార్ప్‌గా, స్లిమ్‌గా ఉండాలని నీల్ భావించారు. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌ను కొంచెం బరువు తగ్గాల్సిందిగా కోరారు నీల్. దర్శకుడు ఒక మాట అడగడమే ఆలస్యం.. తారక్ దాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. తన పాత్రకు వంద శాతం న్యాయం చేయాలనే పట్టుదలతో రంగంలోకి దిగారు. పాత్ర కోసం తారక్ పడ్డ కష్టం అంతా ఇంతా కాదు.

**ఈ లుక్ వెనుక ఉన్న అసలైన కష్టాన్ని, తారక్‌లోని జగమొండితనాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా పంచుకున్నారు.**

కఠినమైన డైట్ నియమాలను పాటిస్తూ, జిమ్‌లో గంటల తరబడి శ్రమించారు. నాలుగు నెలల స్వల్ప వ్యవధిలోనే ఏకంగా 15 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో ఆయన చూపించిన అంకితభావం, క్రమశిక్షణ చూసి చిత్ర యూనిట్ ముక్కున వేలేసుకుంది. డ్రాగన్ టీజర్‌లో కనిపిస్తున్న ఆ షార్ప్ లుక్, ఎనర్జీ వెనుక నాలుగు నెలల సుదీర్ఘ నిరంతర శ్రమ దాగి ఉందనే విషయం వివరాలతో స్పష్టమవుతోంది. అయితే తారక్ ఈ స్థాయిలో బరువు తగ్గడం వెనుక మరో ఆసక్తికర విషయాన్ని కూడా ప్రశాంత్ నీల్ పంచుకున్నారు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు తారక్ బాగా స్లిమ్‌గా మారిపోవడంతో? ఆయన వ్యక్తిగత స్టాఫ్‌తో పాటు కొందరు అభిమానులు కూడా లోలోపల దర్శకుడిని తిట్టుకున్నారట. అంతలా ఉన్న హీరోను ఇలా మార్చేశారేంటి అని వారు భావించారట. కానీ ఇప్పుడు స్క్రీన్‌పై తారక్ లుక్‌కు వస్తోన్న భారీ రెస్పాన్స్ చూశాక ఆ తిట్లే ప్రశంసలుగా మారిపోయాయని నీల్ నవ్వేసారు. నటుడిగా ఎన్టీఆర్ ప్రతిభ గురించి అందరికీ తెలిసిందే. కానీ క్యారెక్టర్ కోసం ఇంతలా కష్టపడే మొండి నటుడిని తాను ఎక్కడా చూడలేదని ప్రశాంత్ నీల్ తారక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తారక్ లాంటి జగమొండి నటుడు దొరకడం ఏ దర్శకుడికైనా అదృష్టమని ఆయన చూపించే ఈ డెడికేషనే సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని నీల్ అభిప్రాయపడ్డారు. దర్శకుడి నమ్మకాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి రిస్క్ అయినా తీసుకోవడానికి తారక్ సిద్ధపడతారని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. సరికొత్త మేకోవర్ డ్రాగన్ సినిమాపై అంచనాలను స్కై హైకి తీసుకెళ్లింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో తారక్ మునుపెన్నడూ లేని సరికొత్త గెటప్‌లో, ఊరమాస్ అవతారంలో కనిపించబోతున్నారని టీజర్ తో అర్థమైంది. పాత్ర కోసం హీరో పడ్డ జగమొండి కష్టం థియేటర్లలో ప్రేక్షకులకు ఏ స్థాయి పూనకాలను తెప్పిస్తుందో చూడాలి.



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ మూవీ పెద్ది చుట్టూ రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూనే ఉంది. బుచ్చిబాబు సన డైరెక్షన్ లో వస్తున్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ క్రాస్ పవర్ఫుల్ మాస్ అథ్లెట్ గా కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఈ క్యారెక్టర్ కోసం ఆయన మేకోవర్ ఎలా ఉండబోతోంది అనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది. లేటెస్ట్ గా ఈ సినిమా యాక్షన్ ఎపిసోడ్స్ కు సంబంధించి ఫైట్ మాస్టర్ నబకాంత్ పంచుకున్న ఒక ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ గా మారింది. సినిమాలో ఒక భారీ కుస్తీ ఫైట్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు మేకర్స్. ఈ ఫైట్ కోసం ఏకంగా నిజమైన మల్లయోధులను రంగంలోకి దించారు. వాళ్ళంతా చూడటానికి చాలా భారీ కాయంతో భయపెట్టేలా ఉన్నారట. అదే సమయంలో చరణ్ పైన ఒక టవల్ కప్పుకుని చాలా క్యాజువల్ గా, నార్మల్ గా రింగ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. తీరా ఫైట్ మొదలయ్యే ముందు ఆ టవల్ తీసి పక్కన పడేయగానే, చరణ్ ఫిజిక్ చూసి ఎదురుగా ఉన్న ఆ రియల్ ఫైటర్స్ సైతం ఒక్కసారిగా షాక్ అయ్యారని నబకాంత్ వెల్లడించారు. ఒక కమర్షియల్ సినిమాలో విలన్లను హీరో ఈజీగా కొట్టేయడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఒక పక్కా స్పోర్ట్స్ డ్రామాలో నిజమైన అథ్లెట్స్ ముందు నిలబడి ఫైట్ చేయాలంటే, ఆ క్యారెక్టర్ కు ఒక అథెంటిసిటీ తీసుకురావడం చాలా కష్టం. తెర మీద ఫేక్ గా బాడీలు చూపిస్తే ఈ జనరేషన్ ఆడియన్స్ ఇట్టే కనిపెట్టేస్తారు. అందుకే రియల్ ఫైటర్స్ కు ఏమాత్రం తీసిపోని విధంగా చరణ్ తన బాడీని మార్చుకున్న తీరు ఈ సినిమాకు మేజర్ హైలైట్ కాబోతోందని అర్థమవుతోంది. ాశ్రీంశీ =ఘు - తారక్ జగమొండి..ఎంత మొండోడు అంటే! ాజవతీఅంవఎవత్ క్యారెక్టర్ డిమాండ్ చేస్తే ప్రాణం పెట్టి పనిచేయడం చరణ్ కు కొత్తేమీ కాదు. గతంలో వచ్చిన ధ్రువ, ఆర్ఆర్ఆర్ సినిమాల్లో ఆయన ఫిజికల్ ట్రాన్స్ ఫార్మేషన్ ఏ రేంజ్ లో ఉందో చూశాం. ఇప్పుడు పెద్ది కోసం కూడా అదే స్థాయిలో కష్టపడ్డారు. కేవలం జిమ్ లో కండలు పెంచడం కాకుండా, ఒక మల్లయోధుడికి ఉండే మొండితనం, ఆ రస్టిక్ లుక్ తీసుకురావడానికి చరణ్ తెర వెనుక చాలా గ్రౌండ్ వర్క్ చేశారు. ఆ కష్టమే ఇప్పుడు సెట్స్ లో ఉన్న ఫైటర్స్ ను సైతం ఆశ్చర్యపరిచేలా చేసిందట. దర్శకుడు బుచ్చిబాబు తన సినిమాల్లో రియాలిటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. గాల్లో ఎగిరి తన్నే ఫైట్స్ కాకుండా, మట్టిలో జరిగే రియల్ కుస్తీ పోరాటాలను ఆయన డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి రా అండ్ రస్టిక్ యాక్షన్ సీన్స్ తెరమీద పండితే వచ్చే ఇంపాక్ట్ మామూలుగా ఉండదు. బాడీ లాంగ్వేజ్ నుంచి ఎక్స్ ప్రెషన్స్ వరకు ప్రతి చిన్న డీటైలింగ్ మీద శ్రద్ధ పెట్టడం వల్లే ఆ కుస్తీ సీక్వెన్స్ అంత అద్భుతంగా వచ్చిందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ప్రేక్షకులకు ఇదొక కొత్త సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది అనడంలో సందేహం లేదు.



# పెద్ది.. గూస్ బంప్స్ మూమెంట్!